# యాభై ఏండ్లు ఏం చేయనోళ్లు ఇప్పుడేం చేస్తరు?

- కాంగ్రెసోళ్లను నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమం
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- బీఆర్ఎస్‌లో చేరిన ఎర్రగుంటపల్లి యాదవ సంఘం నాయకులు



ధర్మారం: ఎర్రగుంటపల్లిలో పద్మశాలీలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, అక్టోబర్ 31: 'ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న హామీలను నమ్మి ఆగంకావద్దు. యాభై ఏండ్లల్లో అభివృద్ధి చేయనోళ్లు ఇప్పుడేం చేస్తరు?' అని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్త దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య సమాజానికే ఒక పెద్ద తలవంపు అని చెప్పారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చేయడం సరైంది కాదని, ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేయాలే కానీ భయాభ్రాంతులకు గురి చేయడం తగదని హితవు పలికారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం శాంతియుతంగా ఉన్నదని, ఇలాంటి ఘటనలను ప్రజలు సహించరని చెప్పారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుల మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ పద్మశాలీ, యాదవ సామాజిక వర్గం వారు సుమారు 200మంది బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒగుడోళ్లతో యాదవ సంఘ భవనం వరకు గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలన్నీ మోసపూరితమేనని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో యాభై ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒరగపెట్టిందేమిలేదని, ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించకుండా మోసంచేసిందని ఆరోపించారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇవ్వలేదని, ఇంటింటికీ తాగునీరు అందించలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు గ్రామాలకు వచ్చి మళ్లీ ఏదో ఉద్ధరిస్తామని చెబుతున్నారని, వారిని నమ్మి మరోసారి మోసపోవద్దని హితవుపలికారు. సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అన్నివర్గాల సంక్షేమం కోరే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. బతుకమ్మ చీరెల తయారీతో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, సిరిసిల్లలో ఆత్మహత్యలను నివారించారని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించారని వెల్లడించారు. కారు గుర్తుకు ఓటేసి ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఎర్రగుంటపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీఇచ్చారు. చిన్న గ్రామమైనప్పటికీ దాదాపు 90శాతం మంది బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవి రజిత-మల్లేశం, మాజీ సర్పంచ్ వంగేటి సత్యారెడ్డి, మా జీ ఉప సర్పంచ్ జీల్ల కనకయ్య, నాయకుడు కొత్త మోహన్, గ్రామశాఖ ఉపాధ్యక్షు డు దామరపల్లి వెంకటేశ్, పద్మశాలీ సంఘం మండల కన్వీనర్ కూరపాటి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు చిప్ప వెంకటేశం, యాదవ సంఘం మండలాధ్యక్షుడు ఆవుల ఎల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వేముండ్ల సుభాష్, రెడ్డి సంఘం అధ్యక్షుడు కల్లెం నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాట్నపల్లి గంగారెడ్డి, నాయకులు శాతరాజుల సుమన్, ఎల్లాల చొక్కారెడ్డి, బద్దం మల్లారెడ్డి, అల్లం శ్రీశైలం, కొడిచెర్ల రాజు, కస్తూరి రాజు, నర్సయ్య, చంద్రయ్య, రాజేశం, చిప్ప రవీందర్, నరేశ్, నాగరాజు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే సింగరేణి భవిష్యత్



ఆర్జీ-2 పరిధిలోని వకీల్‌పల్లి గనిలో యువకుడిని ఓటు వేయాలని కోరుతున్న రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటిం చందర్

- బొగ్గు గని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది ఆయనే
- సంస్థను కాపాడిన బీఆర్ఎస్‌కు అండగా నిలుద్దాం
- గులాబీ జెండాను మరోసారి ఎగురవేద్దాం
- రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- వకీల్‌పల్లి గనిపై గేట్‌మీటింగ్

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 31 : బొగ్గు గని కార్మికుల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులునింపారని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కొనియాడారు. ఆయనతోనే సింగరేణి సంస్థ భవిష్యత్ సాధ్యమని స్పష్టం చేశారు. కార్మిక హక్కులు పోగొట్టిన తెలంగాణ ద్రోహులు మళ్లీ కల్లిబొల్లి మాటలు చెబుతూ వస్తున్నారని, అలాంటి వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. సింగరేణిని కాపాడిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ఎన్నుకోవడం మన బాధ్యతని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసినా ముమ్మాటికి తెలంగాణ కారణజన్ముడు కేసీఆరేనని కొనియాడారు. మంగళవారం ఆర్జీ-2 పరిధిలోని వకీల్‌పల్లి గనిపై టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగులో ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీలో చేరిన 40 మంది యువ ఉద్యోగులకు కండువా కప్పి ఆహ్వానించారు. నాడు చంద్రబాబు సింగరేణి మూసివేసే కుట్రలకు పాల్పడ్డారని, విమర్శించారు. అందులో భాగంగానే ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, కార్మికుల సంఖ్యను తగ్గించాలనే షరతులకు కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ, సీపీఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ తలొగ్గి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. గోలెన్ షేక్ హ్యాండ్ పేరిట వారసత్వ ఉద్యోగాలు పోగొట్టి కార్మికుల కుటుంబాల్లో చీకటి నింపారని గుర్తు చేశారు. కానీ, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణికి పునర్జీవం పోశారని, సరికొత్త వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. 32వేల కార్మికుల సంఖ్యను 45వేలకు పెంచారని, సింగరేణి యువరక్తం అందించారని కొనియడారు. కేసీఆర్ లేకపోతే సింగరేణి ఉండేదా? అని ప్రశ్నించారు. అడుగకుండానే అనేక హక్కులు అమలు చేస్తూ సింగరేణి వృద్ధికి తోడ్పతున్న కేసీఆర్ రుణం తీర్చుకునే సువర్ణ అవకాశం వచ్చిందని, దీనిని బొగ్గు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి గులాబీ జెండాను ఎగురవేద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మల్లికార్జున్, మూల విజయారెడ్డి, నాచగోని దశరథమ్ గౌడ్, చెరుకు ప్రభాకర్‌రెడ్డి, ఇంజపురి పులేందర్, మండల కిషన్ రెడ్డి, బానాకర్, మేడి సదయ్య, కుమార్‌నాయక్, పులి రాకేశ్, ఎరవెల్లి గోపాల్ రావు, గూడెల్లి రాంచందర్, వలియొద్దీన్, దాసరి శ్రీనివాస్‌గౌడ్, బేతి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌పై నమ్మకంతోనే బీఆర్ఎస్‌లో చేరిక

- కారును గెలిపించాలన్న కాంక్షతోనే గులాబీ గూటికి నాయకులు
- పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి రూరల్ : బీఆర్ఎస్‌లో చేరిన పెద్దపల్లి మండలం బొంపల్లికి చెందిన నాయకులతో ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 31: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై నమ్మకంతోనే ఇతర పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం కనగర్తికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ లక్ష్మి భర్త బుట్టి అంజయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నమ్మకంతో కారును గెలిపించాలన్న కాంక్షతోనే వివిధ పార్టీల నాయకులు గులాబీగూటికి చేరుతున్నారని చెప్పారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కారు గుర్తును గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కనగర్తికి చెందిన బండ మొగిలి, పల్లె మధునయ్య, కంది అంజయ్య, పల్లె అనిల్, కట్టెకోళ్ల రామ్మూర్తి, భూపెల్లి శ్రీరామ్, భూపెల్లి లక్ష్మయ్య, గంధం కుమార్, చీమల రామస్వామి, గంధం రామస్వామి, పర్స రాజయ్య, దండు శ్రీనివాస్, పాతకుల పోచాలు, గంధం రజనీకాంత్, గంధం మొగిలి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కాపులపల్లి సర్పంచ్ గోపు కవిత శ్రీనివాస్, నాయకులు మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, రామ్మూర్తి, పర్స రాజయ్య పాల్గొన్నారు.

# రచ్చపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



రచ్చపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం, అక్టోబర్ 31: ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి , మంత్రి కొప్పుల ఈశ్వర్ తరపున వారు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన 2023 ఎన్నికల మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర సుధాకర్, మండల క్లస్టర్ ఇన్చార్జి పెంచాల రాజేశం,గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుదు తాళ్ల రాజయ్యగౌడ్,ఎంపీటీసీ బెల్లాల రోజా రాణి -లక్ష్మణా ప్రసాద్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దొనికేని తిరుపతి గౌడ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి భైరీ సురేష్ ,వార్డు సభ్యులు ఎనగందుల శ్రీనివాస్, ఎనగందుల లావణ్య- భాస్కర్,సొల్లు అంజయ్య, బెల్లాల రమేష్,వేముర్ల సంధ్య రాణి - సత్యనారాయణ బి ఆర్ ఎస్ నాయకులు కోల వెంకటేశం,మహిళా అధ్యక్షురాలు సొల్లు సునీత, మోర గణపతి, భైరి మహేష్ ,మెరుగు సాగర్ ,ఎండీ అన్వర్,పల్లె మల్లేష్,భూపతి,అరెల్లి లక్ష్మణ్,వెముర్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



పెద్దపల్లి: సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- సమీకృత కలెక్టరేట్ సమావేశంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

పెద్దపల్లి, అక్టోబర్ 31: దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కోరారు. మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్స వం సందర్భంగా అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల్లో మనమంతా భారతీయులమనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ ఉన్నారు.